R No.M 3152.
LICENCE NO. 4.

Estd. 1930

# జమీన్ రైతు

ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఏ. యల్ యల్. బి., ఎఫ్. ఆర్. ఇ. ఎస్.

సంపుటం 19 సంచిక 42 | శుక్రవారం—17-10-47—నెల్లూరు. | వెల 0-2-0

## నైజాం, కాశ్మీర్, జునాగఢ్ సమస్య?

వీటిలో జునాగఢ్ పాకిస్థానులో చేరింది. మిగత రెండు దేనిలోను చేరలేదు. జునాగఢ్‌కు పాకిస్థాను నుండి 800 మంది సైనికులు చేరారు. వీరందరికి ప్రభుత్వం ఆయుధాలిచ్చింది. అంతే భారత సైన్యాలు నెదుర్కొను కాలేరు. మొదట భారత యూనియనులోచేరి తరువాత అది రద్దుచేసు కొని పాకిస్థానులో ప్రవేశించిన మంగ్రోల్ సంస్థానం సంగతి యిప్పుడు ఒక క్రొత్తప్రశ్న యింది.

16 తేది నైజాం సంగతి తేలదానికి ఆఖరురోజు. రక్షణ, విదేశవ్యవహారాలు మొదలగు సమస్యల విషయంలో అన్ని సంస్థానాలవలె తేషరతుగాచేరమని భారతప్రభుత్వం పట్టుబట్టుతుంది.

కాశ్మీర్ ఏ యూనియనులో చేరాలో యింకా నిర్ణయించుకోలేదు. తమ యూనియనులో చేరాలని పాకిస్థాను పెద్దప్రచారం చేస్తున్నది. ఢిల్లీలో ఆ ప్రధాని సంస్థాన భావివిషయం కాంగ్రెసు పెద్దలతో సంప్రతిస్తున్నారు. చేరదలిస్తే భారత యూనియనులో చేరేట్టుంది.

# సి. పి. మందు గుండు డిపో కుట్రను ప్రభుత్వం పట్టుకొంది

ప్రభుత్వంవారి అంచనాప్రకారం మధ్యపరగణాం లోని ముస్లింలసంఖ్య నూటికి ముగ్గురు. వీరిలో అధికసంఖ్య జాతీయముస్లింలున్నారు. యీ రాష్ట్రం లోని జబ్బల్‌పూరు మందుగుండుడిపో ఆసియా ఖండంలోని డిపోలలో పెద్దగొప్పది. అన్నిరకాలైనమందు గుండు సామగ్రి లెక్కలేనన్ని యూనిట్లు యీడిపో లోవున్నవి. యీడిపోపై అధికారమంతా మిలిటరీ వారిదే. మిలిటరీ పెద్దవుద్యోగస్తులంతా యింగ్లీషు దొరలు, ఆంగ్లోయిండియనులు, ముస్లింలుమాత్రమే వున్నారు. ఏ కొద్దిమందో యితరులున్నారు. యీ కొద్దిమందికి మహాసముద్రంలాంటి ఆ డిపోలో ఏమి జరుగుతున్నదిగూడా తెలుసుకోడం కష్టం. దేశ విభజనకు పూర్వమే యింగ్లీషు, ఆంగ్లో యిండియనులు, ముస్లింలమధ్య కుట్రజరిగింది. లెక్కలేనంత మందు గుండు కలకత్తా, పంజాబులకు దొంగచాటుగా పంపబడింది. కలకత్తా, పంజాబ్ ప్రదేశాంలో యీమధ్య ముస్లింలు వుపయోగిస్తున్న మందుగుండు సామగ్రి అంతా యీ డిపోదే అయివుండవచ్చునని యిటీవల పట్టుబడ్డ లెక్కలప్రకారం సి. పి. ప్రభుత్వం తెల్సుకోగలిగింది.

ఈ విషయంలో సి. పి. ప్రభుత్వచర్య ప్రశంసింపతగున్నది. ఆ ప్రధాని రవిశంకర్‌శుక్లాను వేనోళ్ల కొనియాడాలి. లేకపోతే మధ్యపరగణాలలో గూడా ముస్లింలదౌర్జన్యాలు పంజాబ్‌ను మరపించి వుండేవి. కాని ప్రభుత్వంవారి దూరదృష్టివల్ల యీ గండం గడచిపోయింది. ఒకరోజు వున్నట్టుండి రాష్ట్రంలోని అన్ని ముఖ్యపట్టణాల్లో పోలీసు, 'సర్చ్' బయలు దేరేటప్పటికి అందరు ఆశ్చర్యపోయ్యారు. దొరల యిళ్లల్లో, ముస్లింల యిండ్లలో లెక్కలేనన్ని తుపాకులు, టోలెడు మందుగుండుసామగ్రి దొరికింది. జబ్బల్పూరులో యిద్దరు యింగ్లీషుఆఫీసర్లను నలుగురు ఆంగ్లోయిండియను ఆఫీసర్లను, ముగ్గురు ముస్లిం ఆఫీసర్లను ఆ క్షణంలోనే పోలీసులు అరెస్టు చేశారు. పై ఆఫీసర్లంతా మందుగుండు డిపోకు సంబంధించినవారె.

నాగపూరులో 'ఇర్వారి' అనే ప్రదేశంలో ఒక ముస్లిం యింటిలోను తుపాకులు పిస్తోళ్లు మందు గుండు సామగ్రి కొద్దిగనో గొప్పగానో పట్టుబడింది. అటుపైని రెండురోజుల తర్వాత వీధులలో పాయుదాళ్లలలో తుపాకులు, కత్తులు ఈటెలు తోటాలు దొరికినవి. నాగపూరులో 10 మంది ముస్లింలను అరెస్టుచేసివుంచారు. యీ సర్చికిపూర్వం ఒక్క మహమ్మదీయుడుగూడా నాగపూరునుండిగాని మధ్యపరగణాల నుండిగాని హైదరాబాదుకుగాని, పాకిస్థానుకుగాని పోయునదిలేదు. ఈ సర్చితర్వాత సి పి ముస్లిముల పలాయనం ప్రారంభమయింది.

యీ అదును కనిపెట్టి నిజాం సి. పి. లీగు మధ్య పరగణాలకు ప్రవేశించి ముస్లిమందరకు హైదరాబాద్ నవాబు అభయహస్త మిస్తున్నాడని ప్రచారం చేశారు. హైదరాబాద్‌దే ఏర్పరుపబడ్డ స్పెషల్‌రైళ్ళ హదావుడిచూచి నాగపూర్ ముస్లింలకంతా పూర్తిగా పిచ్చెత్తింది. ప్రభుత్వంవారు, ప్రధాని శుక్లా, జాతీయ ముస్లిములు ఎంతమంది ఎన్ని చెప్పినా పెడచెవినిపెట్టి యిళ్ళూవాకిళ్ళు అమ్ముకొని హైదరాబాద్ స్టేట్‌కు పరుగెత్తారు. నాగపూర్ నుండి దాదాపు పదివేలమంది, యితర ప్రాంతాలనుండి పదివేలమంది నైజాంపోయి వుంటారు. అప్పుడేఅప్పటకు పోయినవారు తిరిగి వచ్చారు. హైదరాబాదేమో స్వర్గధామ మనుకొని పోయిన ముస్లింలకు. యువకులంతా తప్పక సంస్థాన

## • ఆసేతు హిమాచల పర్యంతం •

- నైజాంకు దిగుమతైన ముస్లింలకు తిండిలేదు
- జనాభా మార్పిడిపై సర్దారు పటేల్ ప్రకటన
- సరిహద్దులో సరిహద్దుగాంధీ అరెస్టుకు యత్నం?
- మైసూరు కాంగ్రెస్‌కు అఖండ విజయం

• దేశ సంచారి •

మిలిటరీలో చేరాల. ముసలివాళ్ళకు, పిల్లకాయలకు మేము తిండెక్కడి తెచ్చిపెట్టేమనే నిజాం ఫర్మానా ఎదురొచ్చింది. వెనక్కు తిరిగారు. వచ్చినవారికి ఇండ్లులేక హైదరాబాద్ హి. దూ కాంటోన్మెంట్ క్యాంపుల్లో వుంటున్నారు. వీరంతా నాగపూరులో ఒకసభ చేసి భారత యూనియనులోని ముస్లిములందరు హిందూసోదరులతో కలసిపోవాలని, సమయంవచ్చినప్పుడు పాకిస్తానుతో సైతం పోరాడాలనితీర్మానించారు. (తూమాటి గాంధి. నాగపూర్‌యూనివర్సిటి.)

### హైదరాబాద్ పరిస్థితి

చిన్నగా యిప్పటివరకు స్టేటులోనికి పరాయి ముస్లింలుదాదాపులక్షమందిదాకా దిగుమతయ్యారు. వ్యవసాయం చేసేవారికి భూములు, కార్మికులకు దక్కినంతగాను చదువుకొన్నవారికి మంచివుద్యోగాలు యివ్వబడతవని యిత్తేహాదుల్ముసల్మీన్ సంఘంవారి విషప్రచారంవలన భారతయూనియనులోని పలుప్రాంతాలనుండిముస్లింలు హైదరాబాద్‌కు వలసపోతున్నారు. విశాఖపట్టణం, బొంబాయి, వార్ధా ముఖ్యంగా నాగపూర్ రైల్వేజంక్షన్లలో హైదరాబాద్‌కుపోయేముస్లింలజనసమ్మర్దం ఎక్కువగావుంది. ఇది ఒక్క ముస్లింసంఘ ప్రయత్నమేగాదు, ప్రభుత్వమే యీపని చేయిస్తున్నది. అసలుసంస్థానంలోని ప్రజల ఆహారసమస్య క్లిష్టంగావుంటే, ప్రతిదినం దిగుమతవుతున్న పేరొందిమహమ్మదీయులకు తగు పౌరహక్కులు కల్పించువిషయం నైజాంప్రభుత్వానికి పెద్దగడ్డు సమస్యయిపోయింది. యీ వచ్చినవారికి యిత్తేహాదుల్ముసల్మీన్ సంఘంగాని, ప్రభుత్వంగాని ఆహార,ఆరోగ్యవిషయాలలో తగిన శ్రద్ధతీసుకోనందున ఔరంగాబాద్ ప్రాంతాల్లో కలరా మొదలగు అంటు వ్యాధులు ప్రబలమైపోతున్నవి. యింత మందికివసతులుచేకూర్చడం ప్రభుత్వానికిఒకకొత్త కొన్న తీరని సమస్యయిపోయింది. వీరిపోషణకు అధికార్లను ప్రోత్సహించి ప్రభుత్వమింటి లంచాలు గుంజి వచ్చిన ముస్లింల కిస్తున్నారు. యీవిధంగా మహబూబ్‌నగరంజిల్లా నారాయణపేటలోని పోలీసు వున్నతోద్యోగుల దౌర్జన్యాలు దినదినాభివృద్ధిచెందుతున్నాయి. పట్టాభూములున్న వారివద్దనుంచి అక్రమంగా లంచాలు గుంజుతున్నారు. ఇవ్వని వారిని జైలులో నిర్బంధించి, బెత్తంతోకొట్టి ఉరేగించుతూ, ఆహారంయివ్వకుండా లంచాలిచ్చేవరకు వస్తుపెడుతున్నారు. యీరకాన్నింటా యిత్తే

—కొరవ 12-వ పేజీలో.

నేడు గొప్పప్రారంభము ★ మణీటాకీస్

17_10_47 శుక్రవారము

ట్రంకురోడ్డు-నెల్లూరు

ప్రతి దినం రెండు ఆటలు




శని ఆది వారాలు మూడేసి ఆటలు

T. R. మహాలింగం, కుమారి రుక్మిణి, N. S. కృష్ణన్, T. A. మధురం నటించిన

శ్రీ వళ్లి ప్రదర్శింపబడును

మాటినీపోలుమాత్రం సా॥ 3 : ఇంగ్లీష్ పిక్చరు : వేలముద్దులు

రేట్లు : రు. 1-4-0, 0-13-0, 0-9-0, 0-6-6, 0-4-6.

# ★★★ పల్లెటూళ్లు ★★★

గొలజా ఉద్బాలు

. కిరసనాయిలు ఉద్బాలు వెల్లది రు 1-8-0. వల్లది 0-13-6 లు అమ్ముచుంటున్నవి. అక్టోబరు 8 తేది నుంచి వీటికి రేటు ఒకదాపొన్నన పెంచారు.

చందవరం

స్వాతంత్రోత్సవంనాడు హరిజనుని అధ్యక్షతకు కొందరు అసూయపడ్డారు. కాలంమారింది నాయన లారా. జాతియందంరాలో ధర్మచక్రం తిరుగుచున్నది. ధర్మం మానవులందరకు సమానమే గమనించండి.

—టిజల్ రెడ్డి.

తిన్నెలపూడి

మా ఊర్లో ఒ. యి. యల్. యం. యలిమెంటరీ స్కూలొకటున్నది. దానికి కాంపౌండుగాని తలుపు గాని, ద్వారబంధంగాని యేమీవుండదు. పశ్వేముసా ఏతులకు, వాటకాలకు, నినిమాలకు, హరికథలకు 'పెద్ద్యం' అన్నమాట. —పేరెంటు.

కనిగిరి

ప్రతిచెక్కుకు పావలా కర్పూరహారతి దేవుడ్ని మొక్కే బోయివాడికి వెలిగించండే చెక్కును చేతిలో పెడతిన్నవని వరాండాలో దినాయింపుడు జాస్తవుతు న్నవి. మూంఫిరాటుకు యీ చిల్లరవిషయాలలో జోక్యంవుండకూడదు కామోను. —ఒకభక్తుడు

• • •

భారత భాగ్యవిధాత మహాత్మాగాంధిగారి జన్మ దినోత్సవంలో మావూరినాయకులుకొందరు పాల్గొన లేదు. స్వలాభంకొరకు టక్కు ముసుగు వేసుకొని పాటుపడే నాయకులకు స్వేచ్ఛాసేవ యెట్లు స్ఫురి స్తుంది? —చూచేవాడు

• • •

మా౦ వల్లెల్లో వుండేవాళ్ళను ప్రొ క్యూ ర్ మెంటంటే ధాన్యంవసూలుచేస్తారో - ధనం వసూలు చేస్తారో యింకా సరిగా తెలియడంలేదు. అమా యకులుగదూ. —ఒకజవాన్.

• • •

మా దాయాది దయవల్ల 10 గుడ్డలకై సెన్సులకి తిరిగితే యింటిపెద్దవూరికి అయినది ౘైసెన్సులకు నెలకు 100 గజాలేనా అదిగాక అడిగినగుడ్డ తప్ప మావారి అంగళ్లలో మిగతాదంతావుంటుంది కావున గుడ్డకావలసినవాళ్లు వసిలేనిగుడ్డనే అడగడం వల్ల కార్యసిద్ధి అగును —చింపిరయ్య.

గూడూరు

పట్టణకాంగ్రెసు గతనెల 25 తేది సాధారణ సమా వేశం జరిగి మైరిమడుగు చెరువు తెగిపోయి పది మాసాలైనా యింతవరకు దానిమూలం చూడకుండా వున్నందున రైతులకెంతనష్టమో ప్రభుత్వం గమ నించాలని కోరారు. —ప్రెసిడెంటు.

పార్లపల్లి

మాగ్రామానికి 1400 గజాలు ముతకగుడ్డవస్తే 2000 గజాలకు చీట్లుయిచ్చారు. డీలరు హృదయం యెంత ఉదారమైనదండీ! —రేపార్టీ

టి.రేటివారిపాలెం

హేమూరు మోటారు వసుకుంటె లేవడు
లేచినను తిరుగలే దొక్కనెలయు
మూత్రయాణ సుఖంబు మరిబ్రహ్మకే ఎరుక
దీని నవరించెడి దాతయెవరో ??

—బస్సోరు.

పొన్నలూరు

మద్యపాన నిషేధోత్సవం అతివైభవంగా జరిగింది గోపాలరెడ్డిగారిరాకకు 2 వేలజనం వచ్చారు. కాని మంత్రిగారి వినుదప్రోగ్రాంవల్ల పల్లెటూరివారి తనివి దీరలేదు. ఎవరేంచేయగలరు!

—తగలబడ్డ దివ్వెటమ్మ

యినుకుర్తి

వెంకట్రాంరెడ్డివద్ద యిచ్చిన కార్డులకుతప్ప మిగతవాటికి ధాన్యందొరకదా! —నల్లపక్షి

వెలిగండ్ల

క్రొత్తగాకొన్న మావూరి లబ్బరబండి గల్లెదుమీద పడుతుంది. హరిజనుల నేటాకుతుంది. మగ్గాలమీద

చూకుతుంది. మీరుకన్నారా! —ననటపోయిగాడు.

దొనకొండ

6 తేది గోనుగుంట్ల రంగయ్యగారింట్లో పోలీసులు 8 బస్తాలవడ్లు, కొన్నిగుడ్డలు పట్టుపరచు కున్నారట.

—శేషయ్య

కొచ్చర్లకోట

మా ఫిర్కాలో కరణాలు ఒత్తిరకివాయి భూము లకు పట్టారిస్తిస్తామని ఎకరాకు యేభైరూపాయల చొప్పున వసూలుచేస్తున్నారని బుదులక్కలవారు ప్రతిపూర వలుకుతున్నారు. ఇది బ్రిటిష్‌ప్రభుత్వం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం- ఈప్రభుత్వంలో దర్వ నాకిటే నాలుక తెగుతుందని శాస్త్రవేత్తలు చెవుతు న్నారు జాగ్రత! —బట్రాజు

మర్లపూడి

మా నెహ్రూవుస్తక భాండాగారం ప్రథమ వార్షికో త్సవం 6-10-47 తేదీన శ్రీ పాతూరి నాగభూషణము గారి అధ్యక్షతన జరిగింది. ప్రముఖులువస్యసించారు. కొత్తసంవత్సరానికి యెన్నికలుజరిగి కంజా సుబ్బ రావుగారి వర్యశాలుగా అలవల చందయ్యగారిని కార్యదర్శిగ ఎన్నుకున్నారు. —కార్యదర్శి.

వరిగుంటపాడు

డీలరు బ్లాక్‌మార్కెటింగని కలెక్టరుకు అర్జీపోతే మామీదెందుకంటీ యీ కవియంపాటివిర్యా గుర్రు. —ప్రజలు.

దర్శి

మాకు మార్గదర్శకుడుగా వుండిన రామ కృష్ణయ్యగారి విద్యలనుండి మార్పించినందుకు మమ్ముల మరచిపోకుండా వుండేందుకు తియ్యని తేనీరు త్రాగించినందాము. ఇటువంటి తోడుదొరికేది అరుదుగదా! ...కానింపాయలు.

తూర్పుపూండ్ల

కాంగ్రెసంటే మానాయుడు తెలుకో యింతకష్టం! సఖ్యంచేరిపించటోలే హరిజనులకు అడుతుతెరు రాకు-గాంధీవుత్సవానికస్తు రగులురాను.

—కాంగ్రెసునిందు

పెంచులదారు

వూర్లో 9 పేంమందియుంటే 16 చీరాంలేవా కార్డులుండేని! వస్తేకిరణనాయుడు అంతా ఎప్పుడో తున్నదండీ. యింకాకలుపేనా!

• • •

రేషను కొట్టును రెస్సుమా కెప్పలు మాముకొనే వుంటవి. కంట్లో తెరువను-మరి వీరలుకుంట జత వెల్లా? —పకీరయ్య.

యిమ్మడిచెరువు

మా డీలరు పట్టన్నిరంపించి ఉయ్యంగాయుస్తాడల చేయను సువ్వాంకు దంచినసువ్వాంచలె. యెం త పరమార్థదించండి! —వినోదు.




మీరే పరీక్షచేసి చూడండి. మీభూమికి డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లువేసి మీ చెరకుపంట ఎంత బాగా పెరుగు తుందో, ఎంత త్వరగా పక్వానికి వస్తుందో గమనించండి. ఏటేటా పండించటంవలన భూమినుంచిపోయే సారాన్నే డి. సి. ఎమ్ సూపరు ఫాస్ ఫేట్లు తిరిగి లభింపచేస్తాయి.

డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు అత్యుత్తమమైన ఎరువులేకాక, వరి, గోధుమ, టీ, కాఫీ, పొగాకు, రబ్బరు. చెరకు, బంగాళాదుంపలు, పళ్ళు, కూరగాయలు, జనప, జొన్న మొదలైనవి పండే పంటభూములకు ముఖ్యంగా పనికివస్తవి.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

# డిసిఎమ్

**సూపరు ఫాస్‌ఫేట్లు**

మీభూమిని సారవంతంగా చేయటానికి డి. సి. యమ్. సూపరు ఫాస్‌ఫేట్లు.
సూపర్ ఫాస్ ఫేట్లను గురించి పరిపూర్ణ ప్రయోజనాలకు, వెలలకు రాయండి.
డి. సి. ఎమ్. కెమికల్ వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫఘర్‌రోడ్డు, ఢిల్లీ.

# ఆసేతు హిమాచల పర్యంతం

[మొదటిపేజీ కొరవు]

హరుల్కునర్మిణివారు వ స్థానంలోకి వచ్చిన ముస్లింలకు యిస్తున్నారు. పూర్వమంలో ముస్లింలు పాల్గొన్నా వారినివదలి హిందువులను మాత్రం పంపిస్తారు. బహిరంగంగా కాంగ్రెస్‌వాళ్ళను రూపుమాపడమే యిస్లాంమతం నిర్వాదని, కాంగ్రెస్ వాళ్ళను ఎంతమందిని చంపినా ప్రభుత్వం ఏమనదని ప్రచారంచేస్తున్నారు. అడిగే దిక్కులేదు, యాచించుకోవాల్సి. యీమధ్యప్రాంతంమీద నది చేప్రభుత్వవిధానానికి ఏమగెత్తి. ప్రజాపూర్వము ప్రానుభూతితో. సంస్థానకాంగ్రెస్ ఆదేశానుసారం అమ్మంతాయాకాలోని 83 గ్రామా గ్రామోద్యోగులు తమపదవులకు రాజీనామాలిచ్చారు. 11 తేది అర్మకూరులో ప్రశాంతంగావున్న గ్రామస్థులపై నిర్దాక్షిణ్యమైన కాల్పులమూలంగా 15 మంది మరణించారు 33 మంది గాయపడ్డారు. గద్వాలసంస్థాన పూర్వోద్యోగుల చర్యలు మరీ రష్యా జార్జీయుద్ధంలో నాజీచర్యలను మరిపిస్తున్నవి. కావలసినంత ధాన్యం ప్రోత్సుతువున్నప్పటికీ ప్రజలకు రేషన్ను యివ్వకుండా బంద్‌చేశారు. ఆకలిమంటలు హాహాకారాల్తో ప్రజల తిరుగుబాటుశక్తి యినుమడిస్తున్నది. యీ కలియుగనరకాన్ని సహించలేక ప్రజలు యితరప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు.

హైదరాబాదుయూనియన్‌లో చేరేవిషయంలో ఢిల్లీలో సంభాషణలు జరుగుతున్నాయి. రెండుమూడురోజుల్లో ఆలోపల్లో తేలిపోవచ్చునివార్త.

## సర్దార్ పటేల్ జవాబు

పటేల్‌మాటే మాట. ఆయన సాధారణంగా మాట్లాడరు. ప్రకటనలు చెయ్యరు. మాట్లాడినా ప్రకటనలుచేసినా అవి ఒక్కొక్కటి ఒక్కొక్క కొరడా దెబ్బవలె వుంటవి. ఏమాత్రం దాపరికం లేకుండా కుండ బ్రద్దలుకొట్టినట్లు చెప్పేస్తారు. దీనికి ఆయన మొన్న లియాకత్ అలీఖాను అసంబద్ధపు విమర్శకిచ్చిన జవాబే నిదర్శనం. సర్దార్‌పటేల్ అమృతసర్‌లో కాందిశీకుల సమస్యపై మాట్లాడినదాన్ని లియాకత్ విమర్శించారు. దానికి పటేల్ చేసిన ప్రకటనలో కాందిశీకుల ప్రయాణసమస్య యిరుప్రభుత్వాలకు సంబంధించినదని సమిష్టి సమావేశంలో జరిగిన యీ నిర్ణయాన్ని ఆలక్ష్యంచేసి అసలు సమస్యను మరుగుపరచరాదని, సమిష్టసమావేశంలో ఆమోదించిన నిర్ణయాలను అమలుజరుప యిష్టపడటంలేదని పిర్యాదుచేసుకో వచ్చన్నారు. పాకిస్థాన్‌నుంచి వలసవస్తున్న కాందిశీకుల గోడువినండి. వారిపై జరుగుతున్న అమానుష కృత్యాలు పరిశీలిస్తే మైనారిటీలకు ఏదే ఏదీ హామీలు విస్తున్న పాకిస్థాన్ నాయకులకు మానమర్యాదలుగాని, గౌరవ ప్రతిష్ఠలుగాని లేవట్లు తోస్తున్నదని పిరతంగా విమర్శించారు. 'అమృతసర్‌లో నేను యిచ్చిన ఉపన్యాసాన్ని విమర్శించడం జరిగింది. అంటే పాకిస్థాన్‌లోని మైనారిటీల పందరిని తరిమివేయడానికిగాను వారిలో భయోత్పాతం కలిగించాలన్న తలంపుతో వేసిన పెద్దఎత్తుగా తోస్తున్నాదన్నారు. పశ్చిమపంజాబు నుండి ప్రాణాలరచేతబట్టుకొని వలసవచ్చేస్తున్నారని. భారతయూనియన్‌లోని ముస్లింలు ఎలనపోవాలనే తలంపేలేకుండా హాయిగా జీవిస్తున్నారని. యిండియాలోని ముస్లింల రక్షణకు భారతప్రభుత్వము ప్రతిన పూనిందని జవాబిచ్చారు.

## ఖాన్‌సోదరుల అరెస్టా?

అప్పుడే మొదలుపెట్టింది. పాకిస్థాన్‌ప్రభుత్వం పాకిస్థాన్‌లోని కాంగ్రెస్ ముస్లింలనందరిని ఏదో ఒక సాకుమీద మూసెయ్యడానికి. వారి యీ యత్నం మొన్నటి సరిహద్దుప్రధాని ఖయ్యూంఖాన్ ప్రకటన విశదంచేస్తున్నది. సరిహద్దుగాంధి గఫర్‌ఖాన్, ఆయన సోదరుడు డాక్టర్‌ఖాన్‌సాహెబ్‌గారలు పాకిస్థాన్‌ప్రభుత్వాన్ని పడగొట్టను బహిరంగంగా పెద్దప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించాడు. యీ విషయంలో తీవ్రచర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం వెనుకాడదట. అంటే త్వరలో యేదో ఒకమిషతో వారిని అప్రభుత్వం నిర్బంధించ నమకట్టిందని మనమూహించుకోవచ్చు.

## నెల్లూరు తా॥ ఇనాంరైతుల మహాసభ

నెల్లూరుజిల్లా యినాంరైతుసంఘ యాజమాన్యాన నెల్లూరు తాలూకా యినాంరైతుల మహాసభ 10.10.47 తేది ఆదివారం మధ్యాహ్నం 2 గం॥లకు కందలిపాటి శ్రోత్రియంలో శ్రీ పెళ్ళకూరు చంద్రశేఖరరెడ్డిగారధ్యక్షతన జరుగుతుంది. నెల్లూరు వెంకట్రామానాయుడు, రావిపాటి మహానంద, ప్రభృతులుపన్యసిస్తారు. యినాంరైతులందరు పాల్గొన ప్రార్థన.

—గ్రిద్దలూరు శంకరయ్య,
కార్యదర్శి.

## మైసూరు ప్రజావిజయము

మైసూర్‌లోతిరుగుబాటుదుర్వాతమరో ప్రజావిజయం. దీర్ఘపోరాటానంతరం మైసూరుసంస్థాన ప్రభుత్వం ప్రజాప్రతినిధులతో ఒకతాత్కాలిక మంత్రివర్గాన్ని సంస్థాపించ నమకట్టింది. యిది సంస్థానకాంగ్రెస్ అధ్యక్షుడు కె. చెంగల్వరాయరెడ్డి, దివాన్ మధ్య జరిగిన సంభాషణల పర్యవసానమే. యిప్పుడుండే మంత్రివర్గాన్ని రద్దుచేసి దాని స్థానే ప్రజామంత్రివర్గం ఏర్పడుతుంది.

భావిరాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగపరిషత్తును సంస్థాపించడానికి గూడా అంగీకరించారు. ప్రభుత్వపదవీస్వీకరణ మైసూరుకు మహాపర్వదినమైన విజయదశమిరోజు జరుగవచ్చు. సత్యాగ్రహం నిలిపివేయబడ్డది. రాజకీయ ఖైదీలందరు విడుదలచేయబడుతున్నారు. పత్రికలపై నిషేధాజ్ఞలు రద్దయినవి.

మీధనమునకు భద్రత —ప్రతిసంవత్సరము మంచిలాభము పొందుడు— పబ్లిక్ కన్‌సరన్

# ఆంధ్రపిక్చర్స్ కార్పొరేషన్

(లిమిటెడ్)

1 వ లైను—అరండల్‌పేట, గుంటూరు.

మేనేజింగ్ డైరెక్టర్ : కె. యల్. నారయణగారు

**మూలధనము 500000 అయిదులక్షలరూపాయలు—జారీచేయుటకు నిర్ణయింపబడిన మూలధనము 5 లక్షలు.**

షేరు 1కి రూ. 50. దరఖాస్తుతో అడ్వాన్సు రూ. 10. అలాట్‌మెంటు తదుపరి షేరు 1కి రూ. 15. బ్యాలెన్సు రూ. 25. డైరెక్టర్లు కోరినప్పుడు చెల్లించవలెను. 5 షేర్లు తీసుకొనువారికి కార్పొరేషన్‌లో వోటింగ్ హక్కు గలదు. 10 షేర్లు అంతకుపైన కొనువారు ఎన్నికలో వచ్చుటకు అవకాశమున్నది.

## ముఖ్యోద్దేశములు

1 ఆంధ్రదేశములో బెజవాడ సమీపమున కృష్ణానదీతీరమందు పిలింస్టూడియో నిర్మించుట—

2 చలనచిత్రములు తీయుట—

3 తయారుకాబడిన వివిధ చలనచిత్రములను ప్రదర్శించుటకు టూరింగ్‌సినిమా టెంటులను ప్రతిజిల్లాయందు చిన్నచిన్న పల్లెలందు సైతము ఏర్పరచుట—

4 యితరులవల్ల తయారుకాబడిన చలనచిత్రములను తెప్పించి సరసమైన రేంటుతో ప్రతిసినిమాహాలుకు యిచ్చుట—

5 సినిమా సంబంధమగు రేడియోలు, గ్రామఫోనులు, ప్రొజక్టర్లు, యింజన్లు వగైరా యావత్తు పరికరములు షేరుహోల్డర్లకు ప్రత్యేక ధరలకు యిచ్చుట—

6 సినిమాహాలులులేని చిన్నగ్రామములందు పరమనెంట్ హాలులునిర్మించుట—

7 నవీన నటీనటులకు తర్ఫీయతుకోసం కళాశాల ఒకటి స్థాపించుట—

## ప్రస్తుతము తీయబోవు చలనచిత్రములు.

కాళంగిమర్దన, శ్రీకన్యకాపరమేశ్వరీ మహాత్మ్యము, దాస్యవిముక్తి, సవతిపోరు, గర్భవతి—యీ పౌరాణిక సాంఘిక చిత్రములలో నటించుటకు అనుభవముగల్గిన ఏష్టులగు నటీనటులు కావలెను. నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలకు సంబంధించిన నటీనటులు తమ యోగ్యతాపత్రములు, ఛాయాచిత్రములతోటి దరఖాస్తులు యీ దిగువ అడ్రసుకు పంపగోరుచున్నాము.

## నాట్యకళాశాల

పైన ఉదహరించిన 7 వ ఉద్దేశము ననుసరించి నవంబరునెలలో గుంటూరునందు నాట్యకళాశాల ప్రారంభింపబడును. మొదటిజట్టు 10 మంది స్త్రీలు, 15 మంది పురుషులు వుందురు. వసతి- భోజనము భరించుకోవలెను. శిక్షణ ఉచితము. తర్ఫీదు 3 మాసములమాత్రం. శిక్షణగోరువారు అర్జీలను క్రిందివారికి పంపుకోవలెను.

## బ్రాంచిమేనేజర్లు

నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాలకు మాత్రం బ్రాంచిమానేజర్లు ఏజంట్లు కాగోరువారు దరఖాస్తుల క్రిందివారికి పంపవలెను.

బి. డి. ప్రసాదరావు

ఆర్గనైజింగ్ డైరెక్టర్ సువర్ణలతా పిక్చర్సు లిమిటెడ్,
డైరెక్టరు ఇన్‌చార్జి - ఆంధ్రపిక్చర్సు కార్పొరేషన్ లిమిటెడ్, గుంటూరు.
బాబానివాస్ — తిప్పరాజువారివీధి, నెల్లూరు.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Danduvari St. & 99 Thipparajuvari St, Nellore.